


## 8.మేలుకొలుపు – పాఠ్య ప్రణాళిక




N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

ID.NO:0718450


**పాఠంపేరు:** మేలుకొలుపు

**తరగతి:** 6 వ

**ఉపాధ్యాయుని పేరు:** ఎన్.పార్థ సారథి. పాఠశాల సహాయకులు(తెలుగు)

**కాలాంశాల సంఖ్య:** 12

### సాధించాల్సిన సామార్థ్యాలు:-

**అ) అవగాహన – ప్రతిస్పందన**

I. వినడం-మాట్లాడడం: పాఠ్యాంశంలోని పద్యాలను భావ,రాగయుక్తంగా చదివి,భావాలను సొంతమాటల్లో చెప్పించడం.

II.చదవడం-అవగాహన చేసుకోవడం: పాఠంలోని పద్యాలు సమగ్రంగా అర్థం చేసుకొని, ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు చెప్పగలగడం,రాయగలగడం.

**ఆ) వ్యక్తీకరణ – సృజనాత్మకత**

III.స్వీయరచన: పద్యభావాలను అవగాహన చేసికొని, ప్రశ్నలకు ఉచితరీతిన సమాధానాలు సొంతంగా రాయగలగడం.

IV. సృజనాత్మకత: పద్యభావాల ఆధారంగా నేర్చుకున్న భరతమాత గొప్పతనాన్ని మరియూ ఆనాటి నిమ్న జాతుల ఆకాంక్షను తెలుసుకొని దేశభక్తి కవితలు రాయడానికి ప్రయత్నిస్తారు.

**ఇ) భాషాంశాలు**

V. పదజాలం: అర్థాలు,సొంతవాక్యాలు,పర్యాయపదాలు,వ్యతిరేఖపదాలు,ప్రకృతి-వికృతులను తెలుసుకొని రాయగల్గడం, పాఠ్యభాగంలో ఇచ్చిన నియోజనాలను పూర్తిచేయడం.

VI.వ్యాకరణాంశాలు: సంధి, సమాస నియోజనాలను పూర్తిచేస్తారు. – ఆకార సంధి గురించి తెలుసుకోవడం. సంశ్లిష్ట వాక్యాల నియోజనాలను పూర్తిచేస్తారు.


-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

సకల సద్గుణ రాశి మన భరతమాత. అందరిచే పొగడదగినది. గొప్ప తేజస్సు కలిగినది. గొప్ప కవులను,వీరులను కన్న గొప్ప తల్లి. కాశీ వంటి గొప్ప పుణ్యక్షేత్రాలు ఉన్న పుణ్యభూమి. కోహినూరు వజ్రం వంటి మణులను కన్నా రత్నగర్భ. అంతటి గొప్ప తల్లియైన భారతమాత దీనులైన తన సంతానాన్ని చూసి బాధపడుతుంది. తన బాధ తగ్గేవరకూ శుభప్రదమైన స్వరాజ్య రథాన్ని ధైర్యంతో నడపాలని,అణగారిన ప్రజల కన్నీరు ఆరిపోయేదాక, అంటరానితనాన్ని,జాతిభేదాలు మొదలైన దుర్వ్యవస్థలు నాశనమైయ్యే వరకు స్వరాజ్య రథాన్ని నడపాలని కవి కోరుతున్నాడని విద్యార్థులకు తెలియజేయడం ఈ పాఠ్యాంశ ఉద్దేశ్యం.

ఆ) ప్రక్రియ : పద్యం. తెలుగు కవిత్వ రచనలో ఒక విధానం. పూర్వం సాహిత్య రచన అంతా పద్యరూపంలోనే సాగేది.

** ప్రాచీన పద్య ఛందస్సు ను అనుసరించి రచించిన తెలుగు పద్యాలు వృత్తం,జాతి,ఉపజాతులు అని 3 విధాలు**

ప్రస్తుత పాఠ్యభాగంలోని పద్యాలు ఉపజాతి పద్యాలు.ఇవి సీస పద్యాలు.ఇవి మొదటగా గుణగ విజయాదిత్యుని కందుకూరు శాసనంలో (క్రీ.శ.850 సం)లో చూశారు.దీనిలో 6 ఇంద్రగణాలు,+2సూర్య గణాలు కలిపి మొత్తం 8 గణాలు ఉంటాయి. దీనికి అనుబంధంగా ఆటవెలది లేదా తేటగీతి పద్యాలు ఉంటాయి.

ఆ) ఆధారం : కుసుమ ధర్మన్న చే రచింపబడిన 'హరిజనశతకం ' అనుబంధం .

ఇ) ప్రత్యేకత : విద్యార్థులలో దేశభక్తిని పెంపొందేల చేయడం, సమాజంలో ఉన్న అసమానతలు పిల్లల్లో అటువంటి భావజాలం లేకుండా చేయడం. దేశభక్తి పద్యాలను, గేయాలను పరిచయం చేయడం ఇత్యాది.

ఈ) సాధించే సామర్థ్యాలు: 1. పాఠ్యాంశంలోని పద్యాలను భావంతో ,రాగంతో పాడగలగడం.

2. పద్యాలలోని నీతిని గ్రహింపజేసి విద్యార్థులలో దేశభక్తి, నైతిక విలువలు పెంపొందించడం.

3. పాఠంలోని పదాలను సొంతవాక్యాలలో ఉపయోగింపజేయడం.

4. కొన్ని దేశభక్తి గేయాలను, పద్యాలను సేకరించి గేయాలను, పద్యాలను నేర్చుకొనేలా వారిలో ఆసక్తిని కలిగించడం .

ఉ). పరిశీలనా గ్రంథాలు:శ్రీ కుసుమ ధర్మన్న రచించిన హరిజన శతకం అనుబంధం, తెలుగుబాట -6. తెలుగునిఘంటువు, పెద్ద బాలశిక్ష.

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

# మొదటి సోపానం

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 1 వ పీరియడ్ | **వినడం – ఆలోచించి మాట్లాడడం**<br><br>శీర్షికా ప్రకటనం<br><br>పాఠ్యభాగ వివరాలు | **1. ఉపోద్ఘాతం-పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>i) ఉన్ముఖీకరణ – చిత్రం గురించి మాట్లాడడం.<br>తరగతి కృత్యంగా చర్చను నిర్వహిస్తాను.<br><br>మనం నాటి పరిస్థితులు తెలుసుకుందాం!భారతమాత ఆవేదనను తెలుసుకుని అటువంటి అసమానతలు లేకుండా జీవిద్దాం<br>*శీర్షికా ప్రకటనం నల్లబల్లపై గావిస్తాను*<br><br>**2. బోధన,చర్చ - అవగాహన**<br>* ఉద్దేశ్యం పిల్లలచే చదివించి చర్చను నిర్వహిస్తాను.<br>*పద్య ప్రక్రియను పరిచయం చేస్తాను.<br>* పాఠ్యభాగ వివరాలను కూడా పిల్లలచే చదివించి చర్చను నిర్వహిస్తాను. | <br><br>**మేలుకొలుపు**<br><br>పద్యం –ప్రక్రియ<br>పద్యం ఛందో బద్ధమై పాడుకోవడానికి వీలుగా ఉంటుంది. నాలుగు పాదాలు ఉంటాయి. ఛందస్సును అనుసరించి పద్యాలు వివిధ రకాలుగా ఉంటుంది. వీనిని వృత్తాలు,జాతులు,ఉపజాతులు అని వర్గీకరించారు. | 1. చిత్రం గురించి మాట్లాడండి?<br>2. రాజుల కాలం నాటికి, ఇప్పటికీ మన దేశంలో వచ్చిన మార్పులేమిటి?<br><br>*మీకు తెలిసిన దేశభక్తి పద్యాలను తెల్పండి.<br>*మనుషుల మధ్య అసమానతల వల్ల కలిగే నష్టాలు ఏమిటి? |

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

## రెండవ సోపానం

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 2 వ<br>పీరియడ్ | *** విద్యార్థులకు సూచనలు**<br><br>**1 వ పద్యం.**<br>1 కాళిదాసాది ...............<br>మీకొసుగుగాత భరతమాత.<br> | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* పాఠంలోని బొమ్మల ఆధారంగా విషయాన్ని ఊహించి చెప్పమంటాను<br>**పాఠ్యాంశ బోధన – చర్చ - వివరణ**<br>**2. పాఠ్యాంశబోధన,చర్చ -అవగాహన**<br>* పిల్లలచే బాహ్య పఠనం నిర్వహిస్తాను.<br>* ఆదర్శపఠనం –పాఠ్యభాగంలోని పద్యాన్ని క్రమాన్ని అనుసరించి రాగ,భావయుక్తంగా పఠనం గావిస్తాను.<br>*పిల్లలచే మౌన పఠనం చేయిస్తాను<br>*అర్థ సంగ్రహణం చేయిస్తూ పద్య భాగాలను వివరిస్తాను.<br>*ఆలోచింపజేసే అనుసంధాన ప్రశ్నల ద్వారా పూర్తి తరగతి కృత్యాన్ని చర్చను నిర్వహిస్తాను. | **1 వ పద్య భావం**<br>సకల సద్గుణరాశి మన భారత మాత. ఈమె అందరి పాపాలను దూరం చేస్తుంది. గొప్ప తేజస్సు కలది. కీర్తి కలది. కోరిన వరాలిచ్చే పారిజాత వృక్షం. కాళిదాసు, కృష్ణదేవరాయలు వంటి గొప్పవారిని కన్న గొప్ప తల్లి. కాశీవంటి క్షేత్రాలు ఉన్న పుణ్యభూమి. కోహినూరు వంటి మణులను కన్న రత్నగర్భ. అటువంటి భరతమాత నీకు భద్రతను కలిగిస్తుంది.<br>**అర్థాలు**<br>రణశూరులు = వీరులు<br>సద్గుణం = మంచి గుణం | 1. భరతమాత విద్యావతి ఎందుకయ్యింది?<br>జ) కాళిదాసు మొదలైన కవులను కన్నది.<br>2. భరతమాత ఎలాంటి వీరులను కన్నది?<br>జ) శ్రీకృష్ణ దేవరాయలు లాంటి<br>**అర్థాలు**<br>1.వెలది = స్త్రీ<br>2.ఒప్పు = ప్రకాశించు<br>రణం =యుద్ధం (సొంత వాక్యం వ్రాయండి)<br>* రణం ప్రగతి పతనానికి కారణమౌతుంది.<br><br>**ఇంటి పని**<br>1. భరతమాత గురించి మీకు తెలిసిన విషయాలు రాయండి.<br>2. ఈ పద్యంలో స్త్రీ అను అర్థం వచ్చే పదాలను వ్రాయుము |

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 3 వ పీరియడ్ | 2 వ పద్యం<br>దీనజాతుల దుర్గతిని.........<br>......సాగింతురే భారతీయ హితులు.<br> | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>∗ పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>∗ పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>∗ ఇంటి పనిని పరిశీలించి దోషాలను సరిచేస్తాను<br>**పాఠ్యాంశ బోధన – చర్చ - వివరణ**<br>**2. పాఠ్యాంశబోధన,చర్చ - అవగాహన**<br>∗ పిల్లలచే బాహ్య పఠనం నిర్వహిస్తాను.<br>∗ ఆదర్శపఠనం –పాఠ్యభాగంలోని పద్యాన్ని క్రమాన్ని అనుసరించి రాగ,భావయుక్తంగా పఠనం గావిస్తాను.<br>∗పిల్లలచే మౌన పఠనం చేయిస్తాను<br>∗అర్థ సంగ్రహణం చేయిస్తూ పద్య భాగాలను వివరిస్తాను.<br>∗ఆలోచింపజేసే అనుసంధాన ప్రశ్నల ద్వారా పూర్తి తరగతి కృత్యాన్ని చర్చను నిర్వహిస్తాను | **2 వ పద్య భావం**<br>దీనులైన తన సంతానాన్ని చూసి బాధపడుతున్న భరతమాత బాధ తగ్గేవరకూ స్వరాజ్య రథాన్ని నడుపుదాము. ప్రజల కన్నీరు, అంతరానితనం, జాతిభేదాలు పోగొట్టాలి. ధర్మానికి అడ్డుతగిలే మదత్రయాన్ని పారద్రోలే వరకు ఈ స్వరాజ్య రథాన్ని నడపాలి.<br>**విశేష అర్థాలు**<br>మున్నీరు = మును +నీరు (సముద్రం) | 1.భారత మాత ఎందుకు బాధపడుతుంది?<br>జ) దీనులైన తన సంతానాన్ని చూసి.<br>2. అంతరానితనం ఎలాంటిది?<br>జ) బడబాగ్నిలాంటిది<br>**అర్థాలు**<br>1.ఘోషిలు = ధ్వనించు<br>2.నిమ్నులు= తక్కువవారు<br>అస్పృశ్యత =అంటరానితనం (సొంత వాక్యం వ్రాయండి)<br>∗ అంటరానితనం పాటించడం మహాపాపం..<br>**ఇంటి పని**<br>1. స్వరాజ్య రాధాన్ని ఎప్పటివరకు నడపాలి?<br>2. మదత్రయం అని వేటిని అంటాము? |

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
| --- | --- | --- | --- | --- |
| 4 వ పీరియడ్ | 3&4 పద్యాలు<br>3. మేలుకొనుమయ్య...............<br>........... నమ్ముము స్వాంతమందు.<br><br>4.పరుల ధన మాన .................<br>.............చేకూరి తేజరిలగ.<br><br> | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సరిచేస్తాను<br>**పాఠ్యాంశ బోధన – చర్చ - వివరణ**<br>* పిల్లలచే బాహ్య పఠనం నిర్వహిస్తాను.<br>* ఆదర్శపఠనం –పాఠ్యభాగంలోని పద్యాన్ని క్రమాన్ని అనుసరించి రాగ,భావయుక్తంగా పఠనం గావిస్తాను.<br>*పిల్లలచే మౌన పఠనం చేయిస్తాను<br>*అర్థ సంగ్రహణం చేయిస్తూ పద్య భాగాలను వివరిస్తాను.<br>*ఆలోచింపజేసే అనుసంధాన ప్రశ్నల ద్వారా పూర్తి తరగతి కృత్యాన్ని చర్చను నిర్వహిస్తాను. | 3 వ పద్య భావం<br>ఓ దీనజనుడా! మేలుకో! సమయం దాటిపోనివ్వకు.ఈ దేశంలో పుట్టిన నీకు అన్నిటిపైనా సమానంగా హక్కులు ఉన్నాయి. నీ హక్కుల కోసం పోరాటంలో ప్రాణం పోయినా ఫరవాలేదు.అదే స్వర్గం.నమ్ము.<br>4 వ పద్య భావం<br>ఇతరుల సంపదను నాశనం చేసి బతకడం మహాపాపం అనుకునే వారుధన్యులు. నేను అటువంటివారికే నా కవిత్వాన్ని అంకితం ఇస్తాను.<br>అర్థాలు<br>తరుణం = సమయం<br>స్వాంతము = మనస్సు<br>పరులు = ఇతరులు<br>తేజరిల్లు = ప్రకాశించు | 1.కవి హక్కుల కోసం ఎలా పోరాడమంటున్నాడు?<br>జ) ప్రాణాలు పోయేదాకా.<br>2. కవి తన కవిత్వం ఎవరికి అన్నాడు?<br>జ) ఇతరుల సంపదను నాశనం చేసి బతకడం మహాపాపం అనుకునే వారుధన్యులు. నేను అటువంటివారికే నా కవిత్వాన్ని అంకితం ఇస్తాను అన్నాడు.<br><br>అర్థాలు<br>1.హక్కు = అధికారం<br>2.ఇడుట= అర్పించుట<br>ధన్యులు=పుణ్యాత్ములు (సొంత వాక్యం వ్రాయండి)<br>* దేశభక్తులు పుణ్యాత్ములు<br><br>**ఇంటి పని**<br>1. కవి ఏది స్వర్గమని చెప్పాడు?<br>2. పాఠ్యభాగ సారాంశాన్ని సొంతమాటల్లో రాయండి. |

# 3వ సోపానం

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 5 వ పీరియడ్ | కవి పరిచయం | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సరిచేస్తాను<br>* బొమ్మల ఆధారంగా కవి ఎవరో గుర్తించి చెప్పమంటాను<br>**కవి పరిచయం-చదివించుట - వివరణ**<br>* పిల్లలచే బాహ్య పఠనం నిర్వహిస్తాను.<br>* ఆదర్శపఠనం –పాఠ్యభాగంలోని కవి గురించి పఠనం గావిస్తాను.<br>*పిల్లలచే మౌన పఠనం చేయిస్తాను<br>*అర్థ సంగ్రహణం చేయిస్తూ కవి గురించి వివరిస్తాను.<br>*ఆలోచింపజేసే అనుసంధాన ప్రశ్నల ద్వారా పూర్తి తరగతి కృత్యాన్ని చర్చను నిర్వహిస్తాను. | నల్లబల్ల, పాఠ్యపుస్తకం, చార్టు<br><br>కవి పేరు: కుసుమ ధర్మన్న<br>కాలం: 17.03.1900 -1946<br>జన్మస్థలం: రాజమహేంద్రవరం లోని లక్ష్మీవారపు పేట<br>తల్లిదండ్రులు: కుసుమ నాగమ్మ, వీరాస్వామి<br>రచనలు: నిమ్నజాతి ముక్తి తరంగిణి, నల్లదొరతనం, హరిజన శతకం,మాకొద్దీనల్లదొరతనం.<br>విశేషాంశాలు: అంతరానితనం నిర్మూలించాలనే లక్ష్యంతో తపించిన తొలితరం దళిత కవి. | 1.కుసుమ ధర్మన్న రచించిన రచనలు తెల్పండి?<br>జ) నిమ్నజాతి ముక్తి తరంగిణి, నల్లదొరతనం, హరిజన శతకం, మాకొద్దీనల్లదొరతనం.<br>2.ధర్మన్నకు సంఘసంస్కరణ అభిలాష ఎవరివల్ల కలిగింది?<br>జ) కందుకూరి వీరేశలింగం<br><br>**ఇంటి పని**<br>ఈ పాఠ్యభాగ కవి గురించి మీకు తెలిసిన విషయాలు రాయండి. |

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

## 4వ సోపానం

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 6వ పీరియడ్ | ఉక్తలేఖనం | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సరిచేస్తాను<br>**ఉక్తలేఖనం**<br>* పిల్లలచే ఉక్తలేఖనం నోటుపుస్తకాలలో రాయిస్తాను..<br>* ఉక్తలేఖనంలో ఉచ్చారణ స్పష్టంగా ఉండేవిధంగా జాగ్రత్తలు వహిస్తాను.<br>*ఒకరినొకరు చూచి రాయకుండా జాగ్రత్తలు పాటిస్తాను<br>*వినికిడి,దృష్టి లోపం ఉన్న పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తాను.<br>*ప్రత్యేక అవసరాలున్న విద్యార్థులకై ప్రత్యేక వ్యూహాలను అమలుచేస్తాను.<br>* కార్యక్రమ అనంతరం ఇచ్చిన ఉక్తలేఖన పదాలను నల్లబల్లపై రాసి వారి నోటు పుస్తకాలను సరిదిద్దుతాను.<br>* తప్పుగా రాసిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి ఉంచి వారిచేత ఆ పదాలను సాధన చేయిస్తాను. | నల్ల బల్ల, నోటు పుస్తకం, పాఠ్యపుస్తకం<br><br> | సత్కవి- విద్యావతి - కృష్ణరాయలు- ఘోషించు– అస్పృశ్యత –మదత్రయం మొ.వి.<br>**ఇంటి పని**<br>తప్పులుగా రాసిన పదాలను సాధన చేసి మరలా రాయండి<br><br>శ్రీకృష్ణదేవరాయలు |

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

# 5వ సోపానం

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 7 వ పీరియడ్ | అవగాహన – ప్రతిస్పందన | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సరిచేస్తాను<br>**సామార్థ్యాల సాధన – అవగాహన – ప్రతిస్పందన**<br>1.పాఠం అర్థం చేసుకోవడం, పద్యపాదాల అవగాహన, ప్రత్యేక పదాల అవగాహనను తెలుసుకొనేందుకు ప్రశ్నిస్తాను.<br>2.పద్యాలలోని నీతులుతెలుసుకోవడంలో ,పద్యపఠనం లో విద్యార్థులు ఏ స్థాయిలో ఉన్నారో ప్రశ్నించి గ్రహిస్తాను.<br>3.పాఠంలోని పద్యాలను రాగంతో భావానికి తగినవిధంగా పాడిస్తాను.<br>4.పాఠం ఆధారంగా ప్రశ్నలను అడిగి తగిన జవాబులను మాట్లాడిస్తూ రాయిస్తాను.<br>5.ప్రశ్నలపై తరగతి కృత్యంగా చర్చ జరిపిస్తాను.<br>6.అపరిచిత పద్యాన్ని చదివించి దానిపై ప్రశ్నించడం ద్వారా వారి అవగానాశక్తిని తెలుసుకొంటాను. | నల్ల బల్ల, నోటు పుస్తకం, పాఠ్యపుస్తకం<br><br>**పద్యం**<br>అన్నమయములైనవన్నీ జీవమ్ములు<br>కూడు లేక జీవకోటిలేదు<br>కూడు తినెడికాడకులభేదమేలకో<br>కాళికాంబ హంస కాళికాంబ | 1.పాఠంలో మీకు నచ్చిన పద్యాన్ని గురించి చెప్పండి.<br>2.కుసుమ ధర్మన్న గురించిరాయండి<br>**అపరిచిత పద్య ప్రశ్నలు**<br>1.జీవులు దేనిమీద ఆధారపడి బ్రతుకుతాయి?<br>...............................................<br>2.కూడులేకపోతే ఏమి లేదు?<br>....................................<br>3.అన్నం తినేటప్పుడు ఏమిచూపించకూడదు?<br>...................................................<br>4.ఈ పద్యం ఆధారంగా ఒక ప్రశ్న తయారుచేయండి<br>................................................?<br>**ఇంటి పని**<br>హక్కులగురించి పోరాడు – ఈ అంశం గురించి తెలుసుకుని రాయండి. |

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

## 6 వ సోపానం

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 8 వ పీరియడ్ | వ్యక్తీకరణ- సృజనాత్మకత | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సరిచేస్తాను<br>**సామార్థ్యాల సాధన – స్వీయరచన - లఘు ప్రశ్నలు**<br>1.ప్రశ్నల స్వరూప స్వభావాలపట్ల అవగాహన కల్పిస్తాను..<br>2.సమాధానాల ముఖ్యాంశాలను రాబట్టిస్తాను.<br>3.సమాధానాల్లోని అంశాలను క్రమంలో అమర్చుతాను .<br>4.పాఠం ఆధారంగా ప్రశ్నలను అడిగి తగిన జవాబులను మాట్లాడిస్తూ రాయిస్తాను.<br>5.ప్రశ్నలపై తరగతి కృత్యంగా చర్చ జరిపిస్తాను.<br>6.లఘు ప్రశ్నలలోని సమాధానాలలోని కీలకాంశాలను,పదాలను నల్లబల్లపై రాయిస్తాను.<br>7.వ్యక్తిగతంగా సొంతశైలిలో జవాబులు రాయడాన్ని ప్రోత్సహిస్తాను.<br>8.దోషాలను సరిచేస్తాను.<br>9.వ్యక్తిగత మరియూ జట్టు కృత్యంగా నిర్వహిస్తాను. | నల్ల బల్ల, నోటు పుస్తకం, పాఠ్యపుస్తకం | **ఇంటి పని**<br>1.కవి తన కవితను ఎవరికి అంకితమిస్తానన్నాడు?<br>2.భరతమాత ధు ఖానికి కారణం వివరించండి .<br> |

-prepared by N.పార్ధ సారథి. S.A (TEL) 9866647047

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
| --- | --- | --- | --- | --- |
| ౨ వ పీరియడ్ | వ్యక్తీకరణ- సృజనాత్మకత | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సరిచేస్తాను<br>**సామార్థ్యాల సాధన – స్వీయరచన - వ్యాస ప్రశ్నలు- సృజనాత్మకత**<br>1.ప్రశ్నల స్వరూప స్వభావాలపట్ల అవగాహన కల్పిస్తాను..<br>2.సమాధానాల ముఖ్యాంశాలను రాబట్టిస్తాను.<br>3.సమాధానాల్లోని అంశాలను క్రమంలో అమర్చుతాను .<br>4.పాఠం ఆధారంగా ప్రశ్నలను అడిగి తగిన జవాబులను మాట్లాడిస్తూ రాయిస్తాను.<br>5.ప్రశ్నలపై తరగతి కృత్యంగా చర్చ జరిపిస్తాను.<br>6.వ్యాస ప్రశ్నలలోని సమాధానాలలోని కీలకాంశాలను,పదాలను నల్లబల్లపై రాయిస్తాను.<br>7.సృజనాత్మకంగా,వ్యక్తిగతంగా సొంతశైలిలో జవాబులు రాయడాన్ని ప్రోత్సహిస్తాను.<br>8.దోషాలను సరిచేస్తాను.<br>9.వ్యక్తిగత మరియూ జట్టు కృత్యంగా నిర్వహిస్తాను. | నల్ల బల్ల, నోటు పుస్తకం, పాఠ్యపుస్తకం<br><br>**సృజనాత్మకత అంశం:**<br>కింది కవితను పొడిగించండి<br>భరతమాత మా మాత<br>జగతినామె పరమ ............<br>వైరము మాకు....................<br>గాంధీజి మాకు ................<br>ఆయన స్వాతంత్ర్యోద్యమ......<br>మారుస్తాం దేశపు తల.........<br> | **ఇంటి పని**<br>1.భరతమాత గొప్పతనాన్ని కవి ఏయని వర్ణించాడు.<br>2.స్వరాజ్య రథం ఎప్పటిదాకా సాగాలని కవి భావించాడు?.<br>3. భారతమాతను కీర్తిస్తూ ఒక కవిత రాయండి.<br><br>కాళిదాసు |

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) ౯౮౬౬౬౪౭౦౪౭

# 7వ సోపానం

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 10 వ పీరియడ్ | భాషాంశాలు | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సరిచేస్తాను<br>**సామర్ధ్యాల సాధన – భాషాంశాలు**<br>1.పదాలకు అర్ధాలు రాయించి వాటితో సొంత వాక్యాలు రాయిస్తాను.<br>2.సమానార్ధక పదాలను గుర్తించి రాయిస్తాను.<br>3.వాక్యాలలో వ్యతిరేఖార్ధక పదాలను గుర్తింపజేసి విడిగా రాయిస్తాను. .<br>4.ప్రకృతి – వికృతి పదాలను గుర్తింపజేస్తాను.<br>5.ప్రశ్నలపై తరగతి కృత్యంగా చర్చ జరిపిస్తాను.<br>6. పదాలను అర్ధంచేసికున్న తీరును ప్రశ్నలడిగి వారియ అవగాహనను పరిశీలిస్తాను.<br>7.వ్యక్తిగతంగా సొంతశైలిలో జవాబులు రాయడాని కి ప్రోత్సహిస్తాను.<br>8.దోషాలను సరిచేస్తాను.<br>9.వ్యక్తిగత మరియూ జట్టు కృత్యంగా నిర్వహిస్తాను. | నల్ల బల్ల, నోటు పుస్తకం, పాఠ్యపుస్తకం<br>**అర్ధాలు –సొంతవాక్యాలు**<br>1. మగవానితో సమానంగా వెలదిని గౌరవించాలి వెలది = స్త్రీ<br>స్త్రీలు సర్వత్రా పూజనీయులు.<br>**పర్యాయ పదాలు**<br>జనని ప్రేమకువెలకట్టలేము<br>బ్రహ్మయైనా మాతకు కొడుకే.<br>జ) జనని- మాత<br>**ప్రకృతి – వికృతి**<br>కవి - కయి<br>**వ్యతిరేఖపదాలు**<br>విద్య X అవిద్య | **ఇంటి పని**<br>*పదాలకు అర్థాలు రాసి సొంతవాక్యాలు రాయండి.<br>1. రణం నాశనానికి దారితీస్తుంది<br>..................................................<br>2. అఘం చేయకూడదు.<br>..................................................<br>3.సన్నుతం విని పొంగిపోకు.<br>..................................................<br>*కింది వాక్యాలలో సమానార్ధక పదాలు గుర్తించండి<br>2.వెలదిని దేవతగా భావించి,<br>ఆ పొలతిని గౌరవించాలి.<br>3.తగియ సమయంలో కాలంను అనుసరించి మాట్లాడాలి.<br>*కింది ప్రకృతి –వికృతి పదాలను జతపరచండి.<br>1. కవి ( ) (అ) విద్య<br>2. విద్దే ( ) (ఆ ) కృష్ణుడు<br>3. కన్నడు ( ) (ఇ) కయి<br>* కింద పదాలకు వ్యతిరేఖ పదాలను రాయండి.<br>2. పుణ్యం X.................<br>3. సద్గుణం X.............. |

-prepared by N.పార్ధ సారథి. S.A (TEL) 9866647047

| పిరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 11 వ పీరియడ్ | వ్యాకరణాంశాలు | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సరిచేస్తాను<br>**సామార్థ్యాల సాధన – భాషాంశాలు – ద్వంద్వ సమాసం, సంశ్లిష వాక్యాలు - ఆకార సంధి**<br>1.సంధి, సమాసం,సంశ్లిష్టవాక్యం గురించి మరలా ఒకసారి సింహావలోకనం గావిస్తాను.<br>2.పదాలు విడదీసి సంధులను గుర్తింపజేస్తాను..<br>3.సంధి నియమాలు/సందర్భాల పట్ల అవగాహన కల్పిస్తాను.<br>4.తరగతి చర్చ ద్వారా సంధి నియమాలను అవగాహనను కల్పిస్తాను..<br>* ఆకార సంధిని పరిచయం చేస్తాను<br>5.సంధి జరగనప్పుడు జరిగే మార్పులను 'యడాగమసంధి' ద్వారా ఎలా సంధి పదాలను సాధించ వచ్చో ఉదాహరణల ద్వారా చూపుతాను .<br>6. పదాలను అర్థంచేసికున్న తీరును ప్రశ్నలడిగి వారియ అవగాహనను పరిశీలిస్తాను.<br>7.కొన్ని ఉదాహరణల ద్వారా మూల్యాంకనం చేస్తాను.<br>8.దోషాలను సరిచేస్తాను.<br>9.వ్యక్తిగత మరియూ జట్టు కృత్యంగా నిర్వహిస్తాను. | **ఆకార సంధి**<br>చూసినప్పుడు = చూసిన + అప్పుడు<br>(పూర్వపద స్వరం) (పరపద స్వరం)<br>(న్ + అ =న) (అ)<br>* పూర్వపదంలోని హ్రస్వ ఆకారం నకు పరపదంలో అచ్చు పరమైతే అది అత్వసంధి.<br>బహుళం అనగా= నిత్యము,నిషేధము, వికల్పము, అన్యవిధము<br>1.సీతమ్మ=సీత+అమ్మ (నిత్యము)<br>2. సీతయన్నది = సీత+అన్నది (నిషేధము)<br>3.మేనత్త / మేనయత్త } మేన+అత్త (వికల్పం)<br>4. ఒకానొక = ఒక+ఒక (అన్యవిధం)<br>అత్తునకు సంధి బహుళం | **ఇంటి పని**<br>***కింది ఖాళీలను పూరించండి.**<br>అన్నాచెల్లెళ్ళు=.............=ద్వంద్వ సమాసం<br>..........=తల్లియును,తండ్రియును=.....<br>తండ్రికొడుకులు=.............=..........<br>..........=ధర్మమును,అధర్మమును=ద్వంద్వ<br>పాపపుణ్యాలు =.............= ద్వంద్వ<br>***కింది వాక్యాలను సంశ్లిష్టవాక్యాలుగా మార్చి రాయండి.**<br>హక్కులకై పోరాడాలి,హక్కులను సాధించాలి<br>.........................................<br>దేశభక్తి కలిగి వుండాలి.దేశభక్తితో జీవించాలి<br>.........................................................<br>***కింది అభ్యాసాలను పరిశీలించి రాయండి.**<br>1. తగినంత=..................+..............<br>2.............=చూసిన+అప్పుడు<br>3.ఇచ్చినంత=............+అంత<br>4.చిన్నప్పుడు=చిన్న+............<br><br>-prepared by N.పార్థ సారథి. S.A (TEL)<br>9866647047 |

# 8వ సోపానం

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 12 వ పీరియడ్ | చమత్కార పద్యం & నేనివి చేయగలనా? | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సరిచేస్తాను<br>సామార్థ్యాల సాధన – చమత్కార పద్యం<br>1.చమత్కార పద్యాన్ని పిల్లలచేత చదివింపజేసి వివరిస్తాను.<br>2.అందులోని విశేషాలను తెలియజేస్తాను..<br>3.పద్యంలోని చమత్కారాన్ని పరిచయం చేస్తాను .<br>4.పూర్తి తరగతి కృత్యంగా నిర్వహిస్తాను.<br>5. కీలకాంశాలను,పదాలను నల్లబల్లపై రాయిస్తాను.<br>6. సొంతశైలిలో కొన్ని వాక్యాలు రాయడాన్ని ప్రోత్సహిస్తాను.దోషాలను సరిచేస్తాను. | నల్ల బల్ల, నోటు పుస్తకం, పాఠ్యపుస్తకం,<br>వంగతోటనుండు వరిమళ్ళలోనుండు<br>జొన్నచేలనుండు చోద్యముగను<br>తలుపుమూల నుండు తలమీదనుండు<br>దీని భావమేమి తిరుమలేశ!<br> | 1. వంగ ఎక్కడ ఉంటుంది?<br>2.జొన్న ఎక్కడ ఉంది?<br>3.మూలన ఉండేది ఏమిటి?<br>4.తల ఎక్కడ ఉంటుంది? |

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 12 వ పీరియడ్ | నేనివి చేయగలనా? | **<u>నేనివి చేయగలనా? – విద్యార్థి స్వీయ మూల్యాంకనం – పరిశీలన</u>**<br><br>1.ఈ శీర్షిక ద్వారా నాలుగు ప్రశ్నలకు సమాధానాలు గుర్తింపజేస్తాను.<br>2. గుర్తించని విద్యార్థులు ఎంతమంది ఉన్నారో తెలుసుకుంటాను.<br>3. 20% కంటే ఎక్కువమంది వెనుకబడి ఉంటే బోధనతో పునర్బలనం చేయిస్తాను.<br>4. తక్కువ ఉంటే సలహాలు, సూచనలతో ప్రోత్సహిస్తాను.<br> | పాఠ్యపుస్తకం |  |

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

*** పాఠశాల నిర్వహణ, వ్యక్తిగత సెలవులను అనుసరించి పాఠ్యప్రణాళికలో మార్పులు-చేర్పులూ చేసుకోవలెను.*

*** ఉపాధ్యాయుని,విద్యార్థుల, ప్రధానోపాధ్యాయుని ప్రతిస్పందనలను తప్పనిసరిగా రికార్డు చేయవలెను.*

*(మాకు తెలిసినంత విజ్ఞానంతో తయారు చేసినది. ఇదియే ప్రామాణికం కాదు)*

* మీ విలువైన సలహాలు, సూచనలను అందించగలరని మనవి.

- అక్షరార్చన.కామ్